


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

13 గురువారం ఆగస్టు 2026 పేజీలు: 3

## ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్‌కి దరఖాస్తుల ఆహ్వానం



**విఆర్ పురం-సత్యనిష్ఠ** :పోలవరం జిల్లా చదువు మధ్యలో వదిలేసిన అభ్యర్థులకి చదువును పూర్తిచేసే సువర్ణవకాశం. ఓపెన్ పదవ తరగతి మరియు ఓపెన్ ఇంటర్ కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఈ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 15.09. 2026 ఈ అవకాశాన్ని అభ్యర్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనవరం ప్రధానోపాధ్యాయులు సిహెచ్ అప్పారావు గారు ఒక ప్రకటనలో తెలియజేశారు మరిన్ని వివరాలకు 7330984420 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి



**మర్రిగూడ-సత్యనిష్ఠ**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పిసి ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యుఎస్ పిసి మర్రిగూడ మండల కమిటి ఆధ్వర్యంలో రెండో దశ పోరాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు యు ఎస్ పి సి నాయకులు మర్రిగూడ తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ పిసి మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి నివేదికను వెంటనే తెప్పించుకొని 1జూలై 2023 నుండి అమలు చేయాలని ఉపాధ్యాయుల పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, జీవో 25 సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతి ఒక టీచర్ ను కేటాయించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనం చెల్లించాలని కస్తూర్బా ఉపాధ్యాయులకు మినిమం వేతన స్కేల్ అమలు చేయాలని సమ్మె కాలపు వేతనము చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కి స్థానిక తహసీల్దార్ ద్వారా వినతిపత్రం పంపించడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీపీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు,డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పాక నాగేంద్రమ్మ, టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షురాలు టి. రత్నకుమారి, ముండల కమిటీ సభ్యులు వై. హనుమంతు బి. శ్రీనివాస్, రజియోద్దీన్, ఎన్.వెంకటయ్య, పసునూరి శ్రీనివాస్ వి. సుధారాణి, రేణుక,కల్పన తదితరులు ఉన్నారు.

## గ్రామసభలో చేయూత పెన్షన్ కోసం దరఖాస్తులు స్వీకరణ



**మర్రిగూడ-సత్య నిష్ఠ**

మర్రిగూడ మండలం కొండూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో తెలంగాణ ప్రభుత్వం చేయూత పెన్షన్ కొరకు దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించినందున అర్హులైన వారితో దరఖాస్తులను గ్రామ సర్పంచ్ ఆంబూతు సీతారాం , గ్రామపంచాయతీ సెక్రటరీ కిరణ్ ,ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ కు గ్రామసభ నిర్వహించి, గ్రామంలోని అర్హత కలిగిన లబ్ధిదారుల నుంచి పెన్షన్ దరఖాస్తులను స్వీకరించి, వారి వివరాలను నమోదు చేసుకున్నారు.

## రెండు మృత దేహాలను భూమిలో పూడ్చిపెట్టి కాళ్ళను బయట పెట్టారు

**కోదాడ-ఆగస్టు 13 (సత్యనిష్ఠ)**, సూర్యాపేట జిల్లా మోతే మండల కేంద్రంలో రెండు మృతదేహాలను పూడ్చిన ఘటన మండల కేంద్రంలో కలకలం రేపిన విషయం తెలిసిందే, మోతే మండల కేంద్రంలో వ్యవసాయ భూమిలో అనుమానస్పద మృతిలో భార్యాభర్తల మృతదేహాలు అనే సమాచారం అందుకున్న కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, మోతే ఎస్సై లచ్చిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించిన వెంటనే సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహా ఐపీఎస్‌కు సమాచార మిచ్చారు. అట్టి సమాచార ము అందుకునీ, హుటాహుటిన మృతదేహాల వద్దకు బైలు దేరిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జాతీయ రహదారి సమీపంలో రహదారి వెంట కాళ్లు చేతులు కనిపించేలా భూమిలో పాక్షికంగా పాతిపెట్టిన మగ, ఆడ మృతదేహాలను పోలీసులు వెలికి తీసిన సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భూమిలో పాక్షికంగా పాతిపెట్టిన మృతదేహాలకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక ప్రజలు సంచారం ఇవ్వగానే కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, సిఐ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్సై న్యూస్ టీం సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను వెలికి తీయడం జరిగినది అన్నారు. మృతులు బిఖ్యాతండకు చెందిన బుబ, నాగుగా గుర్తించడం జరిగినది. మోతే మండలం బిఖ్యతండాకు చెందిన బూబ, నాగు లు భార్యాభర్తలు పొట్టకూటి కోసం మోతే మండల కేంద్రానికి వచ్చి కొంత భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేసుకుంటూ రెండు సంవత్స రాలుగా మోతే మండల కేంద్రంలోనే



నివాసం ఉంటున్నారు. రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తల మీద కొట్టి వారిని హత్య చేసి ఇక్కడ తీసుకు వచ్చి పాతిపెట్టినట్లు ఆనవాళ్లు ఉన్నట్లు సూర్యాపేట ఎస్పి నర్సింహా ఐపీఎస్ తెలిపారు ఇట్టి విషయం పై మోతే పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశామని ఎవరైనా కొట్టి చంపి ఇక్కడకు వచ్చి పూడ్చి ఉంటారు, అనే కోణంలో విచారణ చేస్తున్నామని సంఘటనకు పాల్పడ్డ వారిని పట్టుకుని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్, కమిషనర్లకు వినతిపత్రం

**కోదాడ-ఆగస్టు 12( సత్య నిష్ఠ )** బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కోదాడ మున్సిపల్ కమిషనర్, చైర్మన్ కి పట్టణ సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ మాట్లాడుతూ, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఒంటరి మహిళలు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు అవసరం లేని సర్టిఫికెట్లు తీసుకురా వాలని చెప్పడం, సరైన సమాధానాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం జరుగుతోందని అన్నారు. ఆర్‌డీఓ కార్యాలయానికి వెళితే మున్సిపల్ కార్యాలయానికి పంపుతున్నారని, మున్సిపల్ కార్యాలయం నుంచి మళ్లీ ఆర్‌డీఓ కార్యాలయానికి పంపుతున్నారని తెలిపారు. ఈ విధానాలను వెంటనే మానుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, పాత పెన్షన్




విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇదేవిధంగా, ప్రస్తుతం పట్టణంలోని డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి, ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. వెంటనే డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, 16వ వార్డు ఇన్‌చార్జి షేక్ కరీముల్లా బాబా, 26వ వార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జి మహమ్మద్ మజాహర్, 31వ వార్డు ఇన్‌చార్జి చలిగంటి వెంకట్, సోషల్ మీడియా ఇన్‌చార్జి జాహెద్ పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో డాక్టర్ రంగనాథన్ జయంతి వేడుకలు



నల్లగొండ-ఆగస్టు 12 (సత్యనిష్ట): జిల్లా కేంద్ర గ్రంధాలయం నల్గొండ లో డాక్టర్ రంగనాథన్ జయంతి ఘనంగా నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ సీనియర్ అసిస్టెంట్ రాజేష్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యదర్శి మాట్లాడుతూ రంగనాథన్ జాతీయ పితామహుడు అని గ్రంధాలయ శాస్త్రానికి ఐదు ప్రాథమిక సూత్రాలను ప్రతిపాదించారు అని వివరించారు. ఈ కార్యక్రమలో రిటైర్డ్ లైబ్రేరియన్ నిర్మలాదేవి గ్రంధాలయ సిబ్బంది,పాఠకులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేత



నల్లగొండ-ఆగస్టు 12 (సత్య నిష్ట)

నల్లగొండ జిల్లాకి ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ చైర్మన్ బక్కి వెంకటయ్య కి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఒ౨ ౯ బ్యాక్ లాక్ నోటిఫికేషన్ వేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 13 సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ పీజీ ఉన్నత విద్య కంప్లీట్ అయి ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు రాక మానసిక ఒత్తిడి లకు గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ జనాభా 85 లక్షలపై చిలుకు ఉన్నరూ కావున ప్రభుత్వం నుండి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాదిమంది ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాసర్ల లింగ స్వామి సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ జిల్లా కోఆర్డినేటర్ వంగూరి ప్రశాంతి యాదవ్ దుర్గయ్య రవి తదితరులు పాల్గొన్నారు .

## భువనగిరిలో కీలకమైన రోడ్డు భద్రత పనులను వేగవంతం చేయాలి

- నితిన్ గడ్కరీని కోరిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ- ఆగస్టు 12( సత్య నిష్ట )

భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి, భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో అనేక ముఖ్యమైన రోడ్డు మౌలిక వసతులు మరియు భద్రతా పనులను వేగవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో ఎంపీ పలు కీలక ప్రాజెక్టులపై ప్రాధాన్యతతో కూడిన జోక్యాన్ని కోరుతూ సమగ్ర వినతిపత్రాలను సమర్పించి చర్చించారు.

హైదరాబాద్ మరియు వరంగల్ మధ్య ఉన్న ఎన్ హెచ్ -163 ను ఆరు లైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడం ప్రధాన డిమాండ్‌గా ఉంది. ఈ కీలక కారిడార్‌లో వేగంగా పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామిక కార్యకలాపాలు, ట్రాఫిక్ కదలికలను చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు. విస్తరణ మరియు అనుబంధ మెరుగుదల కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖను కోరారు. ఎన్ హెచ్ 163 పై అనేక రోడ్డు భద్రతా అవసరాలను కూడా ఎంపీ లేవనెత్తారు, వాటిలో:

అనంతారం క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్ / సర్వీసు రోడ్ల నిర్మాణం.



ప్రభుత్వ ఐటీఐ కాలేజ్ - రామకృష్ణపురం విలేజ్ క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్ నిర్మాణం, అలాగే భువనగిరిలోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో సర్వీసు రోడ్ల నిర్మాణం.

స్వర్ణగిరి ఆలయం వద్ద వెహిక్యులర్ అండర్‌పాస్ నిర్మాణం.

12వ వార్డు, పగిడిపల్లి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనుల పూర్తి.

బీబీనగర్ ఎయిమ్స్ (ఇూ××మీా) వద్ద మంజూరైన ఆరు లైన్ల ఫ్లైఓవర్ పనుల ప్రారంభం.సింగన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద సర్వీసు రోడ్లతో పాటు అండర్‌పాస్‌ల ఏర్పాటు.నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్ హెచ్ 565 పై నకిరేకల్ - తాటికల్ రోడ్డు విస్తరణ, చందంపల్లి వద్ద ప్రతిపాదిత లూప్ ఫోర్, పద్మనగర్ మరియు ఇనుపాముల వద్ద ఫ్లైఓవర్లు, కోర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, వట్టిమర్తి, పిట్టంపల్లి వద్ద అండర్‌పాస్‌లతో పాటు డ్రైనేజీ మరియు సర్వీసు రోడ్డు పనులతో సహా అనేక రోడ్డు భద్రత మరియు కనెక్టివిటీ అవసరాలను కూడా ఎంపీ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్ హెచ్ 365 (హైదరాబాద్ - విజయవాడ) పై లక్ష్మారెడ్డి పల్లెం -పెద్ద అంబర్‌పేట్ వద్ద ఉన్న హనుమాన్ ఆలయం సమీపంలో ఫుట్-ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా పండుగల సమయంలో ఆలయం వద్ద భక్తులు మరియు జనల రద్దీ ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల ట్రాఫిక్ జామ్ మరియు భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని ఎంపీ తెలిపారు.

భువనగిరి ప్రజలకు, పరిసర ప్రాంతాల వారికి మెరుగైన కనెక్టివిటీ కల్పించడంతో పాటు రోడ్డు భద్రతను పెంపొందించడం, ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించి రాకపోకలు సజావుగా సాగేందుకు పైన పేర్కొన్న ప్రాజెక్టులు ఎంతో కీలకమని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ముఖ్యమైన పనులను త్వరితగతిన చేపట్టేందుకు అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేయడంలో కేంద్ర మంత్రి మరియు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సహకారం ఎంతో అవసరమని ఆయన వ్యక్తం చేశారు.

## బునాదిగాని కాలువపై ప్రభుత్వానివి ఒట్టి మాటలే

- కాల్వ పూర్తి అయ్యే వరకు పోరాటం ఆపేది లేదు
- సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్

భువనగిరి-ఆగస్టు 12( సత్య నిష్ట ప్రతినిధి )

గత రెండు దశాబ్దాలుగా బునాదిగాని కాలువ (ధర్మారం కాలువ) పూర్తి చేసి మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం), బీబీనగర్, భువనగిరి మండలాల రైతాంగాన్ని సాగు నీరు అందించడంలో పాలకులు మోసం చేస్తూనే ఉన్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ విమర్శించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సీపీఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ 2005లో బీబీనగర్ మండలం మక్తఅనంతారంలో శంకుస్థాపన చేసిన బునాదిగాని కాలువ 20 సంవత్సరాలు గడిచిన పూర్తికాలేదని 98 కిలోమీటర్ల పొడవుకు కేవలం 25 కిలోమీటర్లు మాత్రమే పూర్తి చేశారని విమర్శించారు. బునాదిగాని కాలువను మక్తఅనంతారం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు



ఎన్నడు పూర్తి చేస్తారని పాలకులను ప్రశ్నించారు. పేరుకే కాలువ పూర్తి కోసం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నమని చెబుతున్న పాలకులు నిధులు మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. కాల్వ పూర్తిస్థాయి నిర్మాణం కోసం 750 ఎకరాల భూమిని సేకరణ చేయవలసి ఉండగా కేవలం 250 ఎకరాల భూమిని మాత్రమే సేకరించారు తెలిపారు. కాల్వపైన 100 కల్వర్టులు కట్టవలసి ఉంటే కేవలం 15 మాత్రమే పూర్తి చేశారని 2024 - 25 లో 225 కోట్ల రూపాయలు మంజూరు చేశామని చెప్పి ఇప్పటివరకు పూర్తిస్థాయి నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎక్కడికక్కడ కాల్వ పనులు ఆగిపోయానని విమర్శించారు. దశాబ్దాలు గడుస్తున్నా కాలువ తవ్వకానికి అవసరమైన భూసేకరణను పూర్తి చేయడంలో రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారుల వైఖరి ఉదాసీనంగా ఉందని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లింపుల్లో కూడా తీవ్ర జాప్యం జరుగుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బునాదిగాని కాలువ నిర్మాణం కోసం తగిన నిధులు కేటాయించాలని, భూసేకరణ వేగవంతం చేయాలని, భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలనే డిమాండ్ల సాధన కోసం ఈ నెల 29, 30, 31 తేదీలలో భువనగిరి నుండి హైదరాబాదు వరకు పాదయాత్ర మరియు 31వ తేదీన మహా ధర్నా హైదరాబాదులో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల, మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేటట్లు చూడాలి

- **ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**నల్లగొండ --ఆగస్టు 12 (సత్య నిష్ఠ)**

షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి అభివృద్ధి కి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు పకడ్బందీగా అమలు కావాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం ఆయన కమిషన్ సభ్యులతో కలిసి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదీత్య భవన్లో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూముల సమస్యలు, దాడుల కేసులు, ఉద్యోగాలలో ఎస్సీ ,ఎస్టీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

వివిధ అంశాలపై సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ సి ల కై వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సబ్ ప్లాన్ నిధులు పక్కాగా వినియోగించాలని,దారి మళ్లించవద్దని, ఒకవేళ దారి మళ్ళి ఇస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు .ఎస్సీ, ఎస్టీ ఆవాసాలలో చేపట్టేందుకు మంజూరైన పనులు ఇతర పనులకు మళ్లించకూడదన్నారు. ఎక్కడైనా సబ్ ప్లాన్ నిధులు మిగిలిపోతే తిరిగి ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రోడ్లు, ఇతర పనులు చేపట్టాలన్నారు. ఉద్యోగాలు, ప్రమోషన్లలో ఎస్సీ ,ఎస్టీలకు తప్పనిసరిగా ఆర్ఓఆర్ అమలు చేయాలని, ఈ విషయంలో అన్యాయం జరిగితే కమిషన్ ఊరుకోదని హెచ్చరించారు. ఎంపీ నిధులు నియోజకవర్గ అభివృద్ధి నిధులు, ఎస్ డి ఎఫ్ నిధులను రిజర్వేషన్ ప్రకారం కేటించాలన్నారు. మిర్యాలగూడ డివిజన్లో శూన్యపహాడ్, గణేష్ పహాడ్ రోడ్డు వ్యవహారాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు .జిల్లాలో ఎస్సీ, ఎస్టీల పై దాడులకు సంబంధించి కోర్టు కేసులు జాప్యం లేకుండా పరిష్కరించాలని , శిక్షల శాతాన్ని పెంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లలో ఎక్కువమంది ఎస్సీ ఎస్టీలే పనిచేస్తున్నందున పారిశుధ్య కార్మికులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకంపై తక్షణమే విచారణ నిర్వహించి కమిషన్ కు నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. చండూరు మండలం అంగడిపేటకు చెందిన ఎస్సీ మహిళ మేకల బుచ్చమ్మ ఇంటి




వివాదం కేసును విచారించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ దాడుల కేసుల్లో బాధితులకు అందించాల్సిన కోటి 89 లక్షల రూపాయల పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా తెప్పించేందుకు ప్రయత్నిస్తామని, అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న వారికి, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు నిధులు తెప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు .ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రితో నిర్వహించనున్న హై పవర్ కమిటీలో వీటన్నిటిపై సమీక్షించి నిధులు మంజూరు చేయమని కోరనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని గుడితాండ పునరావాస కేంద్రానికి సంబంధించి 130 మందికి పరిహారం రాని విషయంలో సమగ్ర విచారణ నిర్వహించి వారికి న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ ను ఆదేశించారు. నల్గొండ జిల్లా కేంద్రం బై పాస్ వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను రోడ్డు నుండి తొలగించకుండా కమిటీ వేసి విచారణ నిర్వహించాలని నిర్ణయం తీసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ కులాలు,తెగల వారిపై జరిగిన దాడులు ,హత్యలు, అత్యాచార కేసుల్లో ఉచితంగా న్యాయ సహాయం అందిస్తున్న అడ్వకేట్ దర్శన్ కు గన్ మెన్ ను పునరుద్ధరించాలని జిల్లా ఎస్పీతో కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాలలో రిజర్వేషన్ పాటించాలని, ప్రమోషన్లలో ఎవరికి అన్యాయం జరగకుండా చూడాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వెయ్యి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని ,మరో వెయ్యి ఇండ్లు ఇస్తామని తెలియజేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు నిధులు కేటాయించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ ల పై దాడుల కేసుల పరిష్కారం, డ్రగ్స్ అరికట్టడంలో పోలీసు, రెవెన్యూ శాఖలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. నల్గొండ బైపాస్‌లో ఉన్న మహాత్ముల విగ్రహాలను అక్కడినుండి కదిలించవద్దని, ఎస్సీ, ఎస్టీలపై దాడుల కేసులకు సంబంధించిన అడ్వకేట్ దర్శన్ కు గన్మెన్ రక్షణ కల్పించాలని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకానికి సంబంధించిన అంశంపై విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ కేసులో తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు అయ్యేలా చేయాలని, శూన్య పహాడ్ ,గణేష్ పహాడ్ రోడ్డుకు సంబంధించిన సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహక మొత్తాన్ని ఇప్పించడంలో చొరవ తీసుకోవాలని కోరారు. మరో సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేకూర్చేందుకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పర్యటిస్తున్నదని, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి కి ఇతర రాష్ట్రాలలో సైతం ఎస్సీ, ఎస్టీలపై అధ్యయనం చేయడం జరిగిందని, నల్గొండ జిల్లాలో గతంలో కంటే కేసుల పరిష్కారం ఎంతో మెరుగ్గా ఉందని, ఎస్సీ, ఎస్టీల భూముల విషయంలో అగ్రవర్ణాల ఆధిపత్యానికి అరికట్టే చర్యలు తీసుకోవాలని, గుడితాండా ఆర్ అండ్ ఆర్ లో తండ్రులకు నష్టపరిహారం రాగా, కొడుకులకు ప్యాకేజీ రాలేదని, ఈ విషయంపై ప్రత్యేకంగా విచారణ నిర్వహించి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి పై దాడులకు సంబంధించి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి రెండుసార్లు సమావేశాలు నిర్వహించామని, రెవిన్యూ ,పోలీస్ తరఫున ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎస్సీ, ఎస్టీల కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, ప్రతి నెల క్రమం తప్పకుండా పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఎస్సీ ,ఎస్టీల ప్రజల హక్కులు కాపాడడంలో వారి ఇబ్బందులను తీర్చేందుకు శాయ శక్తుల కృషి చేస్తున్నామని, డివిజన్ ,మండల స్థాయిలలో కూడా అధికారులు ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా నల్గొండ జిల్లాలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటుతోపాటు ,నిరంతర సమీక్షలు, దాడులలో బాధితులకు నష్టపరిహారం ఇప్పించడం, క్రమం తప్పకుండా పౌర హక్కుల దినం నిర్వహించడం చేస్తున్నామని, ప్రతి సంవత్సరం జిల్లాలో 90 నుండి 100 వరకు ఎస్సీ, ఎస్టీలపై దాడుల కేసులు నమోదు అవుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో 54 కేసులు విచారణలో ఉండగా, ఇప్పటివరకు 6 కేసుల్లో కోర్టుల ద్వారా శిక్షణ కూడా విధించడం జరిగిందని వెల్లడించారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సుంకు ధనలక్ష్మి, బెజ్జం సైదులు, మరో సభ్యులు అనిత, భీమనపల్లి సైదులు, భాస్కర్ తదితరులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కింద సబ్ ప్లాన్ కింద లోన్లు ఇప్పించాలని, బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సంక్షేమ శాఖల అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ లో ఏజెన్సీ ద్వారా కాకుండా నేరుగా ఉద్యోగులను నియమించాలని, ఎస్సీలు కేసులు పెట్టినప్పుడు త్వరిత గతిన పరిష్కరించాలని, ఆర్ఓఆర్ తప్పనిసరిగా పాటించేలా చూడాలని,ఎస్సీ ,ఎస్టీ వాడల్లో టాయిలెట్స్ నిర్మించాలని,ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, ఎస్సి వాడల్లో సిసి రోడ్లు, డ్రైన్లు వేయించాలని ,ఎస్సీ కాలనీలలో సారా అరికట్టాలని, గ్రామాలలో చట్టాలపై అవగాహన కల్పించాలని, అంగడిపేట మేకల బుచ్చమ్మ కేసును త్వరితగతిన పరిష్కరించాలని, అలాగే కనగల్ కేసులను పరిష్కరించాలని కోరారు. పలు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్సి,ఎస్టిల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కే. లక్ష్మీనారాయణ, కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమకరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ, డిటిడిఓ కమలాకర్ ,డి.ఎఫ్.ఓ రాజశేఖర్, డిఆర్ఓ దశరథ్, ఆర్డీవోలు,డిఎస్పీలు, పాల్గొన్నారు.అంతకుముందు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమీక్ష కోసం జిల్లా చేరుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సభ్యులకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పుష్పగుచ్చలను అందజేసి ఘన స్వాగతం పలికారు.

# యాగాలతో పూజలతో రైతు సమస్యలు పరిష్కారం కావు

- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**మర్రిగూడ- సత్య నిష్ఠ :** హైదరాబాద్ కు వెళ్లే క్రమంలో మార్గమధ్యన మర్రిగూడ మండలం కేంద్రంలో పలువురు నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిసి మాట్లాడుతూ ప్రభుత్వాలు యాగాలతో పూజలతో రైతు సమస్యలు పరిష్కారం కావని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు గుర్తించి



చర్యలు చేపట్టాలని రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి కింటాకు ప్రభుత్వ పరంగా బోనస్ ప్రకటించి రైతులను ఆదుకోవాలని. రైతులకు సరిపడా యూరియా అడుగు మందులు అందించాలని అతివృష్టి అనావృష్టి అన్నట్టు ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగా లేనందున రైతులు వేసిన పత్తి పంట పూర్తిగా వాడు పోతుందని పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని. ప్రభుత్వాలు రైతుల పక్షాన.పని చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎరుకలు నిరంజన్, ఆకుల రఘుమయ్య ఇరటి సత్తయ్య రావుల రాములు మహేందర్ పాపయ్య పాల్గొన్నారు.